Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్ సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 285
పేజీలు : 3
బుధవారం 13.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ముందుకు సాగుతున్న
సామాజికం... ప్రజల పక్షంగా...
కేంద్ర ప్రభుత్వ ఐటీ ఎథిక్స్ కోడ్‌కు అనుగుణంగా నడుస్తున్న
T MEDIA
E-PAPER
ఈ పేపర్‌కు జిల్లా వారీగా ఫ్రాంఛైజీలు ఇవ్వబడుతున్నాయి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
కాల్ చేయండి: 8919710365
Following IT Ethics Code of Government of India | www.tmedia.net.in | /tmediadigital

# కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే...
# కలెక్టర్లపైనా చర్యలు



- సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం
- ధాన్యం సేకరణ జరుగుతున్న తీరుపై ఆరా

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్?కు తరలించాలన్నారు.

### ధాన్యం సేకరణలో జాప్యం

రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ధాన్యం సేకరణలోని సమస్యలపై వివరాలను తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా ధాన్యం సేకరణలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతన్నలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

### లారీలు అందుబాటులో ఉండాలి

సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులోకి తీసుకురాని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బుక్? చేయాలని చెప్పారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్?కు ఆదేశాలు జారీ చేశారు.

### కలెక్టర్ల పైనా చర్యలు


ధాన్యం, మొక్కజోన్న కొనుగోలు సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. ఈ పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపైనా చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గిడ్డంగుల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

### ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి

సేకరించిన ధాన్యాన్ని తాత్కాలికంగా రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్?కు తరలించాలని సూచించారు. వెసులుబాటు ఆధారంగా అక్కడి నుంచి గోడౌన్స్?కు తరలించేలా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దన్నారు. అవసరమైన చోట పోలీసుల సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్?కు నివేదికలు పంపాలని తెలిపారు.

# అమరావతిలో కిమ్స్

- భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు



**టీ మీడియా, మే 12, అమరావతి :**
రాజధానిలో మరో ప్రముఖ వైద్యసంస్థ అడుగు పెట్టనుంది. వైద్య రంగంలో అత్యాధునిక సేవలందిస్తూ ఖ్యాతి గడించిన కిమ్స్ ఇప్పుడు అమరావతిలోనూ అడుగు పెడుతోంది. 25 ఎకరాల్లో రూపుదిద్దుకోబోతున్న కిమ్స్ ఆస్పత్రి, విశ్వవిద్యాలయానికి సీఎం చంద్రబాబు ఈ నెల 13వ తేదీన భూమిపూజ చేయనున్నారు. ఇప్పటికే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి పనులు అమరావతిలో ప్రారంభం కాగా కిమ్స్ రాకతో వైద్యరంగం విస్తరణకు మరింత దోహదపడనుంది.నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం శరవేగంగా సాగుతున్న వేళ ప్రముఖ సంస్థలు అమరావతికి క్యూ కడుతున్నాయి. ప్రభుత్వ పరిపాలనా భవనాల నిర్మాణంతో పాటే జాతీయ స్థాయిలో పేరొందిన ప్రైవేటు ఆస్పత్రులు, హోటళ్ల నిర్మాణాలు జరగడం రాజధాని కీర్తిని మంరింత పెంచుతోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ వివిధ ప్రాంతాల్లో ఆసుపత్రులు నిర్వహిస్తున్న కిమ్స్ గ్రూప్ అమరావతిలో వైద్య విశ్వవిద్యాలయంతో పాటు ఆసుపత్రి నిర్మించనుంది.

### మూడేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళికలు

కిమ్స్ గ్రూప్‌నకు గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు సమీపంలో సీఆర్డీఏ 25 ఎకరాలు కేటాయించింది. 23 ఎకరాల్లో కిమ్స్ బైసర్ స్కిల్ వర్సిటీ, 2 ఎకరాల్లో ఆసుపత్రి నిర్మిస్తారు. ముందుగా 500 పడకలతో హాస్పిటల్ కట్టనున్నారు. స్కిల్ యూనివర్సిటీలో భాగంగా వైద్య కళాశాల ఏర్పాటు చేస్తారు. ఎంబీబీఎస్, నర్సింగ్‌తో పాటు అనుబంధ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. నిర్మాణాల కోసం ఎకరాకు రూ.50 లక్షల చొప్పున చెల్లించిన కిమ్స్ సంస్థ ఈ మేరకు సీఆర్డీఏతో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో నిర్మాణ పనులకు ముహూర్తం ఖరారు చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు సీఎం చంద్రబాబు కిమ్స్ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. 2, 3 ఏళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేలా ప్రణాళికలు చేశారు.రాజధాని అభివృద్ధిలో వైద్య సంస్థలు కీలకం కానున్నాయి. అమరావతిలో ఇప్పటికే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి భూమిపూజ చేసి పనులు కూడా మొదలుపెట్టారు. ఇప్పుడు విజయవాడ బైపాస్‌కు, జాతీయ రహదారికి సమీపంలోనే ప్రతిష్టాత్మక కిమ్స్ రావడం వైద్య రంగ విస్తరణకు దోహదం కానుంది. తద్వారా రాజధాని ప్రాంతవాసులు, చుట్టుపక్కల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి.

# అన్నాడీఎంకేలో చీలిక..
## టీవీకే విజయ్‌కి మద్దతు



**టీ మీడియా, మే 12, చెన్నై:**
తమిళనాడులో రాజకీయాలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. టీవీకే విజయ్ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లు వేలుమణి, షణ్ముగం వర్గం ప్రకటించాయి. షణ్ముగం మాట్లాడుతూ... తమిళనాడు ప్రజలు విజయ్ సీఎంగా ఉండాలని తీర్పు ఇచ్చారని తెలిపారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నాడీఎంకే నేత షణ్ముగం వెల్లడించారు. విజయ్ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు.అన్నాడీఎంకే, డీఎంకే కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చిందని షణ్ముగం సూచించారు. డిఎంకె మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను పార్టీ సభ్యులలో అత్యధికులు తిరస్కరించారని షణ్ముగం తెలిపారు. పొత్తు ప్రతిపాదనను శాసనసభాపక్ష సమావేశంలో వ్యతిరేకించినట్లు షణ్ముగం స్పష్టం చేశారు. డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పుట్టిందే అన్నాడీఎంకే పార్టీ అన్నారు. పొత్తు పెట్టుకుంటే భవిష్యత్ లో పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని వద్దన్నట్లు తెలిపారు. డీఎంకేతో పొత్తు వద్దని శాసనసభాపక్ష సమావేశంలోనే తీర్మానం చేశామన్నారు. మా నిర్ణయం వల్ల అన్నాడీఎంకే చీలిక వచ్చినట్లు కాదని, పార్టీ ప్రధాన కార్యదర్శి నిర్ణయం కోసం ఎదురుచూస్తామని వేలుమని వెల్లడించారు.

## ఒకే ఫోన్ నంబర్‌తో
# బల్క్ బుకింగ్స్..


- శ్రీవాణి టికెట్ల పేరిట దందా



**టీ మీడియా, మే 12, తిరుపతి :**
భక్తుల సౌకర్యార్థం టీటీడీ అనేక మార్పులు చేస్తుంది. అందులో భాగంగానే తాజాగా ఎలాంటి సిఫారసులు లేఖలతో పని లేకుండా శ్రీవాణి టికెట్‌తోనే శ్రీవారి బ్రేక్ దర్శనం కల్పించే సదుపాయాన్ని తీసుకొచ్చింది. ఈ మేరకు టీటీడీ ప్రతిరోజూ మొత్తం 1,500 శ్రీవాణి టికెట్లను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో భక్తులకు అందుబాటులో ఉంచుతోంది. అయితే విదేశీ భక్తుల సౌకర్యార్థం 500 టికెట్లను మూడు నెలలు ముందుగానే ఆన్లైన్‌లో జారీ చేస్తున్న టీటీడీ.. ఏ రోజుకు ఆ రోజు మిగతా 1000 టికెట్లను భక్తులకు అందుబాటులో ఉంచుతోంది. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ఆన్ లైన్ లో 800 శ్రీవాణి టికెట్లను టీటీడీ వెబ్ సైట్‌లో విడుదల చేస్తోంది.మిగిలిన 200 టికెట్లను తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో బోర్డింగ్ పాస్ ఆధారంగా విమాన ప్రయాణికులకు జారీ చేస్తారు. ఉదయం 7 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడ టికెట్లు పొందవచ్చు. ఇలా అడ్వాన్స్, ఆన్ లైన్, ఆఫ్ లైన్‌లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు ప్రతిరోజూ సాయంత్రం 4 నుండి 6 గంటల మధ్యలో శ్రీవారి దర్శనం కల్పిస్తారు. ఎంతో పారదర్శకంగా శ్రీవాణి టికెట్ల జారీ చేయాలని భావిస్తున్న టీటీడీ మార్గదర్శకాలను కూడా మార్పు చేసింది.అయితే శ్రీవాణి టికెట్ల జారీలో పారదర్శకత ఉండాలని టీటీడీ నిబంధనలు కఠినతరం చేసినా, కొందరు కేటుగాళ్లు మాత్రం టెక్నాలజీని వాడుకుని మోసాలకు పాల్పడుతున్నారు. వెబ్‌సైట్‌లో టికెట్లు విడుదలైన కొద్ది క్షణాల్లోనే మాయమవుతుండటంతో విజిలెన్స్ విభాగం నిఘా పెట్టింది. ఈ క్రమంలో చెన్నైకి చెందిన పద్మావతి ట్రావెల్ సంస్థ ఒకే ఫోన్ నెంబర్ తో అత్యధిక శ్రీవాణి టికెట్స్ పొందుతున్నట్లు గుర్తించిన టీటీడీ విజిలెన్స్ వింగ్ గత ఈ నెల 6 బయోమెట్రిక్ వద్ద తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో అన్‌బూ అనే వ్యక్తి రూ. 54 వేలు చెల్లించి భక్తులు శ్రీవాణి టికెట్టు పొందినట్లు విజిలెన్స్ గుర్తించింది.అయితే దీనిపై విజిలెన్స్ భక్తుల నుంచి వివరాలు సేకరించగా.. వాస్తవానికి శ్రీవాణి టికెట్ ధర రూ. 10,500 ఉండగా, ట్రావెల్ ఏజెన్సీ ప్రతి టికెట్‌ను రూ. 13,500 చొప్పున విక్రయించినట్లు భక్తులు తెలిపారు. దీంతో మరికొందరు భక్తులను విచారించి వివరాలు సేకరించిన విజిలెన్స్ టీం నగదు బదిలీలపై ఆరా తీసింది. ఈ మేరకు తిరుమల వన్ టౌన్ పోలీసులకు విజిలెన్స్ ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సామాన్య భక్తులకు అందాల్సిన టికెట్లను ట్రావెల్ ఏజెన్సీలు ఎలా చేజిక్కించుకుంటున్నాయనే అంశంపై పోలీసులు గట్టి నిఘా పెట్టారు.

# నీట్ పేపర్ లీక్‌లో మాస్టర్ మైండ్

- 30 వేలకే నీట్ పేపర్
- కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల ప్రమేయం




**టీ మీడియా, మే 12, ఢిల్లీ బ్యూరో:**
నీట్ పేపర్ లీక్ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. పేపర్ లీక్ కావడంతో పరీక్షల్ని రద్దు చేశారు. ఈ లీక్ కేసులో మాస్టర్ మైండ్‌ను రాజస్థాన్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ అరెస్ట్ చేసింది. రాజస్థాన్‌కు చెందిన మనీష్ యాదవ్ ఈ లీక్‌లో ప్రధాన సూత్రధారి అని తేలింది. ఇతడితో సహా 15 మంది నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. కెరీర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మనీష్ ఈ మొత్తం కేసులో కీరోల్ పోషించినట్లు తేలింది. ఎంతో కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థులకు శాపంగా మారింది. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఒక వ్యవస్థీకృత, అనేక రాష్ట్రాల నెట్వర్క్ పేపర్ లీక్‌కు కారణమై ఉంటుందని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. రాజస్థాన్ నుంచి హర్యానా, ఢిల్లీ, కేరళ, జమ్మూ కాశ్మీర్, బీహార్ వరకు ఈ వ్యవస్థ విస్తరించి ఉంది. ఈ పేపర్ లీక్ నాసిక్ నుంచి మొదలై హర్యానా, జైపూర్ నుంచి జమ్వారామ్‌గఢ్, సికార్ చేరింది. సికార్ నుంచి జమ్మూ కాశ్మీర్, బీహార్, కేరళ, ఉత్తరాఖండ్ వరకు ఈ పేపర్ లీక్ చేయబడినట్లు గుర్తించారు. సుమారు 22 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. ఇప్పుడు, ఈ పరీక్షను రద్దు చేయడం విద్యార్థులు, తల్లిదండ్రులలో తీవ్ర ఆగ్రహానికి కారణమైందిసికార్ నుంచే లీక్ ప్రశ్నాపత్రాలు లీక్ ఎక్కువగా జరిగినట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. కోటా తర్వాత సికార్ కోచింగ్ సెంటర్లకు హబ్‌గా మారింది. దేశవ్యాప్తంగా విద్యార్థులు సికార్‌లో మెడిసిన్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. ఇదే సమయంలో లీక్ అయినట్లు భావిస్తున్న ప్రశ్నాపత్రాన్ని, గెస్ పేపర్‌గా చెబుతూ అనేక కోచింగ్ సెంటర్లు తమ విద్యార్థులకు బోధించినట్లు తెలుస్తోంది.ఇదే ప్రశ్న వస్తుందని చెబుతూ విద్యార్థులకు బోధించారు. అత్యంత షాకింగ్ విషయం ఏంటంటే ఏ ప్రశ్న అయితే వస్తుందని చెప్పారో, అవే నీట్ పరీక్షల్లో కనిపించినట్లు తెలుస్తోంది. బయాలజీ నుంచి 90 ప్రశ్నలు, కెమిస్ట్రీ నుంచి 45 ప్రశ్నలను ఎంపిక చేసిన కొద్ది మంది విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉంచినట్లు దర్యాప్తులో తేలింది. ఇదే నిజమైతే ఇది గెస్ పేపర్ కేసుగా కాకుండా పేపర్ లీక్ కేసుగా పరిగణించనున్నారు. గెస్ పేపర్‌గా చెబుతున్న దాంట్లోని సుమారు 140 ప్రశ్నలు యథాతథంగా నీట్ పేపర్‌లో కనిపించినట్లు తేలింది.ఈ మొత్తం వ్యవహారంలో మరో దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే, పరీక్షకు ముందు కొంత మంది విద్యార్థులకు ప్రశ్నాపత్రం వచ్చినట్లు ఫోన్ వచ్చిందని తేలింది.

### కోచింగ్ సెంటర్ల ప్రమేయం:

ఈ సమస్య కేవలం విద్యార్థులకు మాత్రమే పరిమితం కాలేదు. పలు కోచింగ్ సెంటర్లు, హాస్టల్ నెట్వర్క్‌కు కూడా ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. వీటి ప్రమేయంపై దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే సికార్‌కు చెందిన ఒక కోచింగ్ సెంటర్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇతను ఆ పేపర్‌ను కేరళలో ఒక ఎంబీబీఎస్ ఒక్కో విద్యార్థి వద్ద నుంచి రూ. 30,000ల నుంచి రూ. 2 లక్షల వరకు వసూలు చేసినట్లు తేలింది. రాజస్థాన్ సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందే ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు అధికారులు భావిస్న్?న్నారు రాజస్థాన్‌లో ఒక హాస్టల్ నివసిస్తున్న అమ్మాయిలు కూడా ఇదే పేపర్‌ను పంపిణీ చేసినట్లు వెల్లడైంది.వాట్సాప్ నుంచి అనేక యాప్‌లో సర్క్యులేట్:విచారణలో మరో విషయం తేలింది. ఈ ప్రశ్నాపత్రం కేవలం వాట్సాప్ కు మాత్రమే పరిమితం కాలేదు. అనేక మెసేజింగ్ యాప్‌ల ద్వారా కూడా షేర్ చేయబడినట్లు తెలుస్తోంది. అనేక సార్లు ఫార్వర్డ్అయినట్లుతెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే లీక్ చాలా మందికి చేరినట్లుఅర్థమవుతుంది.ప్రింటింగ్ ప్రెస్‌లో లీక్ అయిందా?ఈ మొత్తం వ్యవహారంలో ఈ ప్రశ్నాపత్నం ఎక్కడి నుంచి లీక్ అయిందనేది కీలకంగా మారింది. ఈ లీక్‌లో ప్రింటింగ్ ప్రెస్ నుంచి లీక్ అయినట్లు తెలుస్తోంది. ఇదే కాకుండా రాజస్థాన్ నాగౌర్ కనెక్షన్ ఇందులో ఉంది. ఒక విద్యార్థికి రూ. 28 లక్షలకు ఆ పేపర్‌ను అమ్మినట్లు సమాచారం. నాగౌర్‌కు చెందిన విద్యార్థి 4 రోజులు ముందు సికార్ చేరుకోగా, అతడికి పేపర్ అందించినట్లు తెలిసింది.

# హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

-మధ్యంతర బెయిల్ కోసం పిటిషన్

3లో..

# స్కూళ్లకు దగ్గర్లో మద్యం దుకాణాలు

- -మూసేయాలని ఆదేశాలు

3లో..

# ఐదు రోజుల పాటు ఎండలు-జాగ్రత్త

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో గత నెల రోజుల నుంచి ఎండలు మండిపోతున్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండలు ఎప్పుడు తగ్గుతాయా, కాస్త ఉపశమనం దొరుకుతుందా? అని ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో రాగల ఐదు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతవరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారని తెలిపింది. ఈ నెల చివరి వరకు ఎండలు తీవ్రత ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాస్? అంటున్నారు. మరోవైపు జిల్లాల్లో వరి, మొక్క జొన్న పంటలు కల్లాల్లోనే ఆరబెడుతున్నారు. అకాల వర్షాలు కూడా అక్కడక్కడ రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



**40 డిగ్రీలు దాటితే ఆరెంజ్ అలర్ట్ జారీ**

గత నాలుగైదు రోజుల నుంచి ద్రోణి దగ్గరగా ఉండటం, సముద్రం నుంచి తేమ గాలులు రావడం, ఉరుములు మెరుపులు రావడం వల్ల చిన్న చిన్న జల్లులు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాస్ తెలిపారు. దీని వల్ల ఈ విండ్? డైరెక్షన్?లో తేడా ఉండటంతో గత 5 నుంచి 6 రోజులు మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు ఉష్ణోగ్రత తగ్గిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పరిస్థితి బలహీనపడిందని తెలిపారు. సోమవారం నుంచి యధావిధిగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. సోమవారం ఉష్ణోగ్రత రెండు ప్రాంతాల్లో పెరిగిందన్నారు. టెంపరేచర్ 40 డిగ్రీలు దాటితే ఆరెంజ్? అలర్ట్? జారీ చేస్తామని ఆయన తెలిపారు.

**ఈ రోజు నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి**

నిన్న నిజామాబాద్? జిల్లాలో 42.6 డిగ్రీలు, ఆదిలాబాద్?లో 41.5 డిగ్రీలు నమోదు అయ్యాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన అన్ని ప్రాంతాల్లో 36 నుంటి 40 వరకు ఉష్ణోగ్రత రికార్డు అయ్యాయని, ఈరోజు నుంచి ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో 1 నుంచి 1.5 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలో ఈరోజు ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్?, కుమురం భీం, నిర్మల్?, నిజామాబాద్?, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్? ప్రాంతంలో ఆరంజ్? అలర్ట్? జారీ చేశామని తెలిపారు. ఇక్కడ ఉష్ణోగ్రత 40 నుంచి 45 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన అన్నీ జిల్లాలోని ఎల్లో ఆలర్ట్? ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో 36 నుంచి 40 వరకు డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ ఐదు రోజుల్లో ఈ ఆరంజ్? అలర్ట్?లోకి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.వచ్చే ఐదు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. గత 5 నుంచి 6 రోజులు మూడు నుంచి ఐదు డిగ్రీల వరకు ఉష్ణోగ్రత తగ్గింది. సోమవారం నుంచి యధావిధిగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నిన్న నిజామాబాద్? జిల్లాలో 42.6 డిగ్రీలు, ఆదిలాబాద్?లో 41.5 డిగ్రీలు నమోదు అయ్యాయి. తెలంగాణలోని మిగిలిన అన్ని ప్రాంతాల్లో 36 నుంటి 40 వరకు ఉష్ణోగ్రత రికార్డు అయ్యాయి" – శ్రీనివాస్?, హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి

**సన్ స్ట్రోక్ బ్రెయిన్‌పై ప్రభావం**

ఎండ తీవ్రత పెరగడంతో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్యలో అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే ఆ సమయంలో సన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన అలసట, చెమట రాకపోవడం, వాంతులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. సన్ స్ట్రోక్ బ్రెయిన్‌పై ప్రభావం చూపే ప్రమాదం ఉండటంతో నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు.

**ఈ లక్షణాలుంటే ఆస్పత్రికి తప్పక వెళ్లాల్సిందే**

తల తిప్పినట్లు అనిపించడం. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడం.గుండె వేగంగా కొట్టుకోవడం. వాంతులు చేసుకోవడం. ఉన్నట్టుండి అపస్మారక స్థితికి చేరుకోవడం.

# భర్తను చంపిన భార్య..

- జస్ట్ రూ.500 విధించి నిర్దోశిగా తేల్చిన హైకోర్టు

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో:**

భర్తను కడతేర్చిన కేసులో ఓ భార్యకు ఊరటనిస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. ఈ సంచలన తీర్పు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గతంలో ఓ గొడవ సందర్భంగా భార్య తన భర్తను కత్తితో పొడిచి చంపింది. దీనిపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు, ఆమెను సెక్షన్ 304 పార్ట్-×× (హత్యకాని నేరపూరిత నరహత్య) కింద దోషిగా తేల్చి, నాలుగేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధించింది. అయితే, ఈ శిక్షను సవాల్ చేస్తూ సదరు మహిళ హైకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ తిరుమల దేవి ఈడ నేతృత్వంలోని ధర్మాసనం సంచలన నిర్ణయం తీసుకుంది. ఆమెకు విధించిన నాలుగేళ్ల జైలు శిక్షను రద్దు చేస్తూ, కేవలం 500 రూపాయల జరిమానాతో ఈ కేసును ముగించింది.పూర్తి వివరాల్లోకి వెళితే.. సంఘటన జరిగిన రోజు మృతుడు మొదట పిల్లల కోసం ఖర్జూరాలు తీసుకుని ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో అతను బయటకు వెళ్లిపోయాడు. కానీ మళ్లీ తిరిగి వచ్చేటప్పుడు అర్ధనగ్నంగా వచ్చి, భార్యను, ఆమె తల్లిదండ్రులను అసభ్య పదజాలంతో దూషిస్తూ నానా హంగామా సృష్టించాడు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన భార్య, తన వద్ద ఉన్న కత్తితో భర్త మెడపై పొడిచింది. తీవ్ర రక్తస్రావం కావడంతో అతను మృతి చెందాడు. ఈ కేసు విచారణలో భాగంగా భార్య తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ ఘటనకు ప్రత్యక్ష సాక్షులు ఎవరూ లేరని, భర్త ప్రవర్తన అత్యంత అభ్యంతరకరంగా ఉండటం వల్లే ఆమె తీవ్ర ఆవేదనకు లోనైందని పేర్కొంది. ఆమెకు తన భర్తను చంపాలనే ఉద్దేశం ఏమాత్రం లేదని, అప్పటికప్పుడు జరిగిన గొడవలో ఆవేశంతో అలా చేసిందని వాదించింది. అయితే ప్రాసిక్యూషన్ మాత్రం దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరింది. ఇరుగుపొరుగు సాక్ష్యాలు, పోస్టుమార్టం నివేదికలు, నిందితురాలు చూపించిన కత్తిని స్వాధీనం చేసుకోవడం వంటి అంశాలను కోర్టు ముందు ఉంచింది. మెడపై తీవ్రమైన గాయం కావడం వల్లే కీలక అవయవాలు దెబ్బతిని అతను చనిపోయాడని వైద్య నివేదికలు ధృవీకరించాయి.అన్ని ఆధారాలను, పరిస్థితులను పరిశీలించిన హైకోర్టు ఇది ముందస్తు ప్రణాళికతో చేసిన హత్య కాదని స్పష్టం చేసింది. భర్త అసభ్యకర ప్రవర్తన వల్ల కలిగిన ఆకస్మిక ఆవేశంలోనే ఈ ఘోరం జరిగిందని, ఇది ఐపీసీ సెక్షన్ 300లోని ఎక్సెప్షన్ 4 కిందకు వస్తుందని కోర్టు అభిప్రాయపడింది. అందుకే సెక్షన్ 304 పార్ట్-×× కింద ఆమె నేరాన్ని సమర్థిస్తూనే.. పరిస్థితులను బట్టి జైలు శిక్షను రద్దు చేసింది. ఇప్పటికే ఆమె చెల్లించిన 500 రూపాయల జరిమానాను శిక్షగా పరిగణిస్తూ కేసును కొట్టిపారేసింది. స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ, నేరం వెనుక ఉన్న పరిస్థితులు శిక్షను తగ్గించడంలో కీలక పాత్ర పోషించాయి.



# పేరు దళితులది.. దందా సిండికేట్లది

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణలో లిక్కర్ షాప్‌ల కేటాయింపులలో భారీ కుంభకోణం వెలుగులోకి వస్తోంది. ఎస్సీ వర్గాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాల్లో బినామీ వ్యవహారాలపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి సారించింది. ఇటీవల చందానగర్‌లో ఒక వైన్ షాప్‌ను బినామీ ప్రొహిబిషన్ చట్టం కింద ఐటీ అధికారులు సీజ్ చేశారు. తాజాగా ఇదే తరహాలో మల్కాజిగిరి, సరూర్‌నగర్, యాదాద్రి ప్రాంతాల్లోనూ అనుమానాస్పద లావాదేవీలు బయటపడింది. పేరుకు మాత్రమే ఎస్సీ వర్గాలకు చెందిన వ్యక్తులు షాప్ యజమానులుగా ఉండగా, అసలు కార్యకలాపాలు మాత్రం థర్డ్ పార్టీ సిండికేట్ సభ్యులే నిర్వహిస్తున్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. లైసెన్స్ పొందిన పలువురు వ్యక్తులు ఆదాయపు పన్ను సైతం దాఖలు చేయలేని స్థితిలో ఉండగా, లక్షల రూపాయల లైసెన్స్ ఫీజులు ఎలా చెల్లించారన్న దానిపై అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరిలో రిజర్వ్ చేసిన 20 లిక్కర్ షాప్‌లలో 10 షాప్‌లు బినామీల ద్వారా నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే మేడ్చల్లో 17 రిజర్వ్ లైసెన్స్ షాప్‌లలో 14 షాప్ యజమానుల ఆదాయం రూ.10 లక్షల కంటే తక్కువగా ఉన్నట్లు తేలింది. ఇక యాదాద్రి జిల్లాలో 29 షాప్‌లలో 21 షాప్‌ల కార్యకలాపాలను ఎస్సీలకు బదులుగా థర్డ్ పార్టీ వ్యక్తులే నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు.

# సిలిండర్ పేలుడు..వ్యక్తి మృతి

**టీ మీడియా, మే 12, విజయవాడ :**

విజయవాడలో చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఏసీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొదలైన ఈ మంటలు చివరకు ఒక ప్రాణాన్ని బలిగొనడం విషాదకరం. పటమటలంకలోని ప్రత్యూష అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నంబర్ 302లో ఏసీ పి. సత్యానందం నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం నగరంలో ముదురుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా, ఏసీ వినియోగం పెరగడం వల్ల లోడ్ ఎక్కువైంది. దీంతో షార్ట్ సర్క్యూట్ సంభవించినట్లు పోలీసులు, ఫైర్ సిబ్బంది ప్రాథమికంగా నిర్ధారించారు.



మంటలు వేగంగా వ్యాపించి, ఏసీ అవుట్‌డోర్ యూనిట్ పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్‌కు అంటుకున్నాయి. దీంతో క్షణాల్లో భారీ శబ్దంతో సిలిండర్ పేలిపోయింది. ఈ పేలుడు ధాటికి అపార్ట్‌మెంట్ గోడల ముక్కలు, రాళ్లు గాల్లోకి ఎగిరి పక్కనే ఉన్న ఇళ్లపై పడ్డాయి. స్థానికంగా నివాసం ఉండే శ్రీనివాసరావు అనే వ్యక్తికి పేలుడు ధాటికి ఎగిరివచ్చిన రాయి తలకు బలంగా తగిలింది. దీంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి మరణించారు. అపార్ట్‌మెంట్ పరిసరాల్లో ఉన్న మరికొందరు వ్యక్తులకు కూడా రాళ్లు తగలడంతో స్వల్ప గాయాలయ్యాయి. ఫ్లాట్ నంబర్ 302 పూర్తిగా దెబ్బతినగా, పక్కన ఉన్న ఫ్లాట్ల కిటికీలు, గోడలు కూడా బీటలు వారాయి.ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. పటమట పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ఎలక్ట్రికల్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



## నిందితుడిని అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ ధర్నా

**టీ మీడియా, మే 12, పెబ్బేరు:**

పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీకి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథపై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.అధికార మదంతో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, కేసులో నిందితుడైన బండి భగీరథను తక్షణమే అరెస్ట్ చేయాలని, అలాగే మంత్రి బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమం బీఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు వనం రాములు, పట్టణ నాయకుడు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సౌజన్య, దిలీప్ కుమార్ రెడ్డి, బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామి, నాయకులు జి. సహదేవుడు, శేఖర్ రెడ్డి, వీర బొజ్జాచారి, జంగాల పార్వతయ్య, మహేష్, ఉస్మాన్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ప్రిన్సిపాల్ డా. బి. ఈశ్వరయ్య

**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం యోగా, ధ్యానం, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఈ. రామరాజు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థినులు ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు దామోదర్ రెడ్డి, స్వామి, విష్ణుమూర్తి, జగదీశ్వరయ్య, డాక్టర్ పోతురాజు శ్రీనివాస్, విజయలక్ష్మి, పుష్ప, మంజుల, శ్రావంతి, యువరూప లక్ష్మి, మణిదీప, గోవర్ధన్, మన్నెమ్మ తదితరులు విద్యార్థినులకు పలు యోగాసనాలు ప్రదర్శించి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజానికి తీవ్ర హానికరమని అవగాహన కల్పించారు.

## రోడ్డు ప్రమాదం కారు ఢీకొని వృద్ధుడి మృతి

**టీ మీడియా, మే 12: టేక్మాల్**



టేక్మల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామానికి చెందిన ఒక వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తేకోరంపల్లి గ్రామానికి చెందిన తెల్లగొల్ల వినాయక్ అనే వ్యక్తి, తన తాతగారైన తెల్లగొల్ల సంగయ్య 60 ఏళ్ల తో కలిసి వ్యక్తిగత పనుల నిమిత్తం మే 11న సంగారెడ్డికి వెళ్లారు. పని ముగించుకుని మే 12 ఉదయం సంగారెడ్డి నుండి తిరిగి కోరంపల్లికి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం ఉదయం సుమారు 7:45 గంటల సమయంలో చీఎ 161 రోడ్డుపై గల బాబానగర్ గ్రామం శివారులోకి చేరుకోగానే, వెనుక నుండి అతివేగంగా వచ్చిన ఒక కారు నెంబర్: టూ 17 జీ 3758 వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంగయ్య గారికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, పరిస్థితి విషమించడంతో అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి మనవడు వినాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పెళ్లి జరిగిన కొద్ది గంటల్లోనే ప్రమాదం..

- వియ్యంకుల మృతి

**టీ మీడియా, మే 12, విజయనగరం :**





విజయనగరం జిల్లాలో ఒక శుభకార్యం పెను విషాదంగా మారింది. పెళ్లి వేడుక ముగిసిన ఆనందంలో గమ్యస్థానానికి చేరుకోవాల్సిన కుటుంబ సభ్యులను రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. టిప్పర్ లారీ అదుపుతప్పి ఆటోను ఢీకొన్న ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జామి మండలం అన్నంరాజుపేటకు చెందిన మట్లా సన్యాసిరావు (48) తన చిన్న కుమారుడికి పాచిపెంట మండలం తోటవలసకు చెందిన యువతితో వివాహం నిశ్చయించారు. శనివారం రాత్రి వధువు ఇంటి వద్ద వివాహం అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం తెల్లవారుజామున పెళ్లి తంతు ముగిశాక, కొత్త జంట కారులో బయలుదేరగా.. వరుడి తండ్రి సన్యాసిరావు, తల్లి కనకమ్మ, సోదరి మంగమ్మ, వధువు చిన్నాన్న లావేరు పైడిరాజు (55) మరో ఇద్దరితో కలిసి ఆటోలో అన్నంరాజుపేటకు ప్రయాణమయ్యారు.వీరి ఆటో జన్నివలస సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవేపైకి చేరుకోగానే, రాంగ్ రూట్‌లో వేగంగా వస్తున్న టిప్పర్ లారీ అదుపుతప్పి ఆటోను బలంగా ఢీకొట్టింది. టిప్పర్ టైరు పేలడంతోనే డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ వరుడి తండ్రి సన్యాసిరావు, వధువు చిన్నాన్న పైడిరాజు మరణించారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వరుడి తల్లి కనకమ్మ, చెల్లి మంగమ్మ ప్రస్తుతం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఆటో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి.

# టెంపుల్ సిటీలో కలర్ ఫుల్ ఈవెంట్

- జాతరలో జంబలకడిపంబ

**టీ మీడియా, మే 12, తిరుపతి :**



ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఎక్కడ చూసినా జాతర సందడి నెలకొంది. ప్రతి ఇంటా గ్రామ దేవత గంగమ్మ జాతర సంబరమే కనిపిస్తోంది. ఈ నెల 4న రాత్రి జాతరకు చాటింపు వేయగా వారం రోజులుగా డప్పుల దరువు మారుమోగుతోంది. రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న తిరుపతి గ్రామ దేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో భక్తుల సందడికి తగ్గట్టుగానే ఏర్పాట్లు జరిగాయి. టీటీడీతో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖ విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. తిరుపతి పొలిమేర్లలో జాతరకు కైకాల కులస్తులు చాటింపు వేసి అష్టదిగ్బంధనం చేయగా జాతర సంబరం తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామం నుంచి ప్రారంభమైంది. అవిలాల గ్రామ పెద్దలు పుట్టింటి నుంచి సారెను తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి చేర్చగా మే 5న మహాశక్తుల విశ్వరూప స్థూపాలకు విశేష అభిషేకాలు నిర్వహించి గంగమ్మకు వడి బాలు కట్టడంతో జాతర సంబరం అంబరాన్ని అంటింది.ప్రతి ఏటా చైత్రమాసం చివరి వారంలో గంగమ్మ జాతరను వారం రోజులపాటు జరగనుండగా రోజుకో వేషంతో భక్తులు చిత్ర విచిత్ర అలంకరణలతో గంగమ్మను దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. 6న బైరాగి వేషం తో మొదలై ఆ తరువాత బండ వేషం, తోటి వేషం, దొర వేషం మాతంగి వేషం తో వేషాల జాతర కొనసాగింది. బైరాగి వేషధారణతో పిల్లలు పెద్దలు కనిపిందు చేయగా శరీరమంతా నామ కొమ్ము, విభూది పూసుకుని రెళ్ళ కాయలు, పుష్పాలు మాలలుగా ధరించి గంగమ్మకు మొక్కులు చెల్లించారు. వేయికళ్ళ దుత్తలతో పురుషులు స్త్రీల వేషంలో గంగమ్మకు మొక్కులు చెల్లించారు. 7న బండ వేషం లో భక్తులు మొక్కులు చెల్లించగా పూలంగి సేవలో గంగమ్మ అనుగ్రహించారు. బండవేషంతో బూతులు తిడుతూ మొక్కులు ఇచ్చిన భక్తులు విశ్వరూపం స్తూపం వద్ద పొంగళ్ళు పెట్టి అంబళ్లు పోసి కోర్కెలు కోరుకున్నారు. ఇక 8న తోటి వేషం ధరించి గంగమ్మకు భక్తులు మొక్కులు చెల్లించగా కైకాల వంశస్థులు చాటతో ఆశీర్వదించారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ గంగమ్మకు సారె సమర్పించగా 9న గంగమ్మకు టీటీడీ సమర్పించింది సారె సమర్పించింది. శ్రీవారి సోదరీగా భావించే గంగమ్మకు సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఆనవాయితీగా సారెను టీటీడీ సమర్పించింది. తిరువీధుల్లో సాంస్కృతిక ప్రదర్శనలతో టీటీడీ సారె వైభవాన్ని చాటింది.

**...ముందు మూడు రోజులు బూతులే.**

ఇక జాతరలో మొదటి మూడు రోజులు భూతులు తిడుతూ అమ్మవారిని కొలిచిన భక్తులు ఆ తర్వాత చిత్ర విచిత్ర వేషాలతో మొక్కులు తీర్చడం ఆనవాయితీగా కొనసాగుతోంది. జాతరలో 6వ రోజైన నిన్న మాతంగి వేషంలో భక్తులు సందడి చేయగా తొలిసారిగా ఈ ఏడాది తిరుపతి తాతయ్య గుంట గంగమ్మకు కాణిపాకం వరసిద్ధి ఆలయం తరుపున సారె సమర్పించగా దర్శకుడు బోయపాటి శ్రీను గంగమ్మకు మొక్కులు చెల్లించు కున్నారు. ఇక జాతరలో ఈ రోజు కైకాల కులస్తులు సున్నపు కుండల వేషాలను ధరించగా మంగళ వారం అసలు జాతర సంబరం జరగనుంది. బలులు ఇచ్చి పొంగళ్ళు పెట్టి వెయ్యికళ్ల దుత్తలు సమర్పించనున్న భక్తులు గంగమ్మ ను దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటారు.

**జాతరలో కీలక ఘట్టం గంగమ్మ ప్రతిమ చంప నరకడం.**

ఇక మంగళ వరం చాటింపుతో ప్రారంభమైన జాతర మంగళవారం చివరి రోజు కీలక ఘట్టంతో ముగుస్తుంది. జాతర ఆఖరి రోజు దాదాపు లక్ష మంది భక్తులు గంగమ్మను దర్శించు కోనుండగా జాతరలో భక్తులు సప్పరాలతో గంగమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటారు. మగవాళ్ళంతా ఆడవేషాల్లో సందడి చేస్తున్న జాతరలో అర్ధరాత్రి కీలక ఘట్టంగా గంగమ్మ విశ్వరూప దర్శన మిస్తారు. వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి మట్టి ప్రతిమకు పూజలు నిర్వహించనున్న కైకాల వంశస్థులు పేరంటాళ్ల వేషంలో గంగమ్మ ప్రతిమ చెంప నరకడం ద్వారా జాతర ముగుస్తుంది. ఈ మేరకు జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం వేలాది మంది భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు బ్యారీకేడ్లు ఏర్పాటు చేసింది. పటిష్ఠమైన పోలీసు బందోబస్తు మధ్య టెంపుల్ సిటీలో వారం రోజుల పాటు కలర్ ఫుల్ ఈవెంట్ జరుగుతోంది.

## తండ్రి దినకర్మ రోజే తనయుడు ఆత్మహత్య

**టీ మీడియా, మే 12, రాజన్న సిరిసిల్ల :**




రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో తండ్రి దినకర్మ జరిగిన రోజే తనయుడు భాస్కర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆటో డ్రైవర్ గా వృత్తిని కొనసాగిస్తున్న భాస్కర్ మరణంతో గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇటీవల భాస్కర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, ఆ బాధ నుంచి కుటుంబం ఇంకా కోలుకోకముందే మరో విషాదం చోటుచేసుకుంది.తండ్రి మరణాన్ని తట్టుకోలేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు కూడా వెంటాడటంతో ఆటో డ్రైవర్ భాస్కర్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. తండ్రి దినకర్మ కార్యక్రమాలు ముగియగానే భాస్కర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఒకే కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న ఈ ఘటన గ్రామస్తులను కూడా కలిచివేసింది.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో తండ్రి దినకర్మ జరిగిన రోజే తనయుడు భాస్కర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆటో డ్రైవర్ గా వృత్తిని కొనసాగిస్తున్న భాస్కర్ మరణంతో గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇటీవల భాస్కర్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, ఆ బాధ నుంచి కుటుంబం ఇంకా కోలుకోకముందే మరో విషాదం చోటుచేసుకుంది.తండ్రి మరణాన్ని తట్టుకోలేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు కూడా వెంటాడటంతో ఆటో డ్రైవర్ భాస్కర్ తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. తండ్రి దినకర్మ కార్యక్రమాలు ముగియగానే భాస్కర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఒకే కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న ఈ ఘటన గ్రామస్తులను కూడా కలిచివేసింది.

## ఆర్కెపి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

- పట్టణ ఎస్సై జె. శ్రీధర్

**టీ మీడియా, మే 12, రామకృష్ణాపూర్;**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మంగళవారం ఎస్సై జె. శ్రీధర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, వివాదాలకు, బెదిరింపులకు పాల్పడరాదని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని,సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్ తొలగిస్తామని తెలిపారు.

# సొంతిళ్లు లేని వారికి రాష్ట్ర సర్కార్ గుడ్ న్యూస్..

- రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు ముహూర్తం ఫిక్స్

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో :**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. సొంతిళ్లు లేని నిరుపేదల కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలను వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతను విజయవంతంగా పూర్తి చేస్తోందని, దీనికి సంబంధించిన పూర్తి స్థాయి విధివిధానాలను మే 21న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయించనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గమే యూనిట్‌గా స్థలాల గుర్తింపు

పేదలకు ఇచ్చే ఇళ్లు వారి జీవనోపాధికి ఆటంకం కలగకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం 5-8 కిలోమీటర్ల పరిధిలో నివాస స్థలాలు గుర్తించాలని నిర్ణయం. లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి లేదా నియోజకవర్గానికి గరిష్టంగా 5 నుంచి 8 కి.మీ. పరిధిలోనే ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం నగరానికి 20-30 కి.మీ. దూరంలో డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించడం వల్ల లబ్ధిదారులు అక్కడికి వెళ్లడానికి ఆసక్తి చూపడం లేదని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఆ తప్పు పునరావృతం కాకుండా మురికివాడలు, ప్రభుత్వ భూములు, భూదాన్ భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

టు బి హెచ్ కె ఇళ్ల కేటాయింపుపై స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్‌లో ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. మే నెలాఖరు నాటికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను కేటాయించాలి. ఇందిరమ్మ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస వసతులు కల్పించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోవాలనుకునే అర్హులకు ఈ నెలాఖరులోగా మంజూరు పత్రాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ భూమి అంగుళం కూడా అన్యాక్రాంతమైతే సహించేది లేదని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా భూముల రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, మల్కాజిగిరి ఘటనను ఉదాహరణగా చూపుతూ సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలకు ఆదేశించారు. రెవెన్యూ, ఫారెస్ట్ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొని, పేదరికమే ప్రాతిపదికగా, ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని అధికారులకు సూచించారు.



# క్వింటాకు 200 అదనపు భారం

- ధాన్యం తరుగు పేరు తో క్వింటాకు 240 రూపాయలు
- బొంతు రాంబాబు, ఎస్ కె మీరా

**టీ మీడియా, మే 12,ఖమ్మం:**

రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయకపోవడం వల్ల మొక్కజొన్న క్వింటాకు 200 ధాన్యం క్వింటాళ్ల కు 240 రూపాయలు రైతులపై అదనపు భారం పడుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా అన్నారు. మంగళవారం కొత్తగూడెం లో తెలంగాణ రైతు సంఘం బృందం రైతులు ఇంటి, ఇంటి కి వెళ్ళి సమస్యలను అధ్యయనం చేశారు . ఈ సందర్భంగా ఎర్రబోయిన లింగయ్య భవన్ లో జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా మాట్లాడుతూ రబీ సీజన్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారు అని అన్నారు, కొనుగోలు కేంద్రాల నుంచి మొక్కజొన్న, ధాన్యం ఎగుమతి కాక రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది అని అగ్ని ప్రమాదాలు, అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని దీనికి తోడు వెయిటింగ్ పేరు తో మొక్కజొన్న క్వింటాకు 100 నుంచి 120 రూపాయలు, లారీ కి రోజుకు రెండు వేల రూపాయలు అదనపు భారం పడుతుందని అన్నారు, ధాన్యం క్వింటాళ్ల కు పది కేజీల తరుగు తీసి వేయిటకు అంగీకరించిన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు అని అన్నారు. ముగ్గురు మంత్రులు కూడా జిల్లా లో రైతులు పడుతున్న ఇక్కట్లను పరిష్కారం చేయకుండా దాటవేత వైఖరి తో ఉండటం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు, మొక్కజొన్న, వరి ధాన్యం బస్తాల ఎగుమతి కి అవసరమైన లారీలు అందుబాటులో ఉంచాలని, గోదాములు, మార్కెట్ షెడ్లు ఒకే సమయంలో ఎక్కువ చోట్ల మొక్కజొన్న దిగుమతి కి అవకాశం ఇవ్వాలి అని అన్నారు, ధాన్యం తరగు లేకుండా కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చెమటోడ్చి పండించిన పంట మధ్యవర్తులు జేబులు నింపుతుంది అని అన్నారు, రైతులు పడుతున్న ఇక్కట్ల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని రైతు ఉద్యమం లో రైతులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయిన ఉపేందర్, మెర్రి మేకల అమరయ్య,చామకూరి రామారావు,మద్రరబోయిన మంగయ్య, మెర్రి మేకల వెంకన్న, ఎర్రబోయిన సత్యనారాయణ, జకుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## సేవకు ప్రతిరూపం నర్స్ ఉద్యోగం

**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**




ఆస్పత్రులలో రోగులకు నర్సులు అందించే సేవ వెల కట్టలేనిదని మానవతకు, సేవా నిరతికి ప్రతిరూపం నర్స్ ఉద్యోగమని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్లతోపాటు నర్సులు కూడా ముఖ్య విధులు నిర్వహిస్తున్నారని, వైద్యుడు వ్యాధిని గుర్తించి దాని నివారణకు చర్యలు సూచిస్తే రోగిని కనిపెట్టి ఉండి సరైన విధంగా చికిత్స అందేలా నర్సులు చూస్తారని పేర్కొన్నారు. ఆస్పత్రికి అనారోగ్యంతో వచ్చిన వ్యక్తులను కాపాడటంలో నర్సులు కీలకంగా వ్యవహరించడమేగాక కన్నతల్లిలా సేవలందిస్తారని కొనియాడారు. నర్సుల యొక్క సేవ ప్రవర్తనా ప్రభావం ఆస్పత్రులపై ఎంతో ఉంటుందని శంకర్ గౌడ్ సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ నర్సులు శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, గంధం నాగరాజు, ప్రొఫెసర్ అరుణకుమారి, సూపర్ ఇంటెండెంట్ ప్రొఫెసర్ కే. వి. శివప్రసాద్, అర్ఎంఓ డాక్టర్ రెడ్డి కుమారి, అర్ఎంఓ ఇవాంజెలిన్, నర్సింగ్ చీఫ్ సూపర్ ఇంటెండెంట్, రజిని దేవి, డిప్యూటీ నర్సింగ్ సూపర్ ఇంటెలిజెంట్, దైవ కృప , విజయలక్ష్మి , సులోచన, భాగ్యలక్ష్మి, మేరీ సుజాత, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ ను సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా సన్మానించడం జరిగినది. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జిల్లా కార్యాలయం కోసం స్థల పరిశీలన

- చైర్మన్ శివసేన రెడ్డి

**టీ మీడియా, మే 12, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీకి శాశ్వత జిల్లా కార్యాలయ నిర్మాణం దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రశాంత వాతావరణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన కార్యాలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి రాజపేట శివారులోని సర్వే నెంబర్ 73లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. సుమారు ఒక ఎకర విస్తీర్ణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. స్థల హద్దులను గుర్తిస్తూ నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక ప్రక్రియలను అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, స్థల పరిశీలన అనంతరం త్వరలోనే కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని నిర్మాణ కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నేతృత్వంలో త్వరలో కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, గంధం శరవంద, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ సర్వేయర్లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**టీ మీడియా, మే 11, వనపర్తి బ్యూరో :** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకున్నారు. రోగుల సేవలో నిరంతరం శ్రమించే నర్సులను గుర్తించి సత్కరించి అభినందనలు తెలియజేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ కుమారి , సిఎస్ అర్ఎంఓ రెడ్డి కుమారి, అర్ఎంఓ శివప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై నర్సుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బ్లడ్ సెంటర్ నర్సింగ్ స్టాఫ్ కృష్ణవేణి, లక్ష్మిని అధికారులు శాలువాతో సత్కరించి, వారి అంకితభావానికి అభినందనలు తెలిపారు. రోగుల ప్రాణాలను కాపాడటంలో నర్సులు పోషించే పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ వేడుకలో బ్లడ్ సెంటర్ సిబ్బంది వాకిటి రమేష్ , సంతోష్, లక్ష్మీపతి, మహమ్మద్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష రద్దు- సీబీఐ దర్యాప్తునకు ఆదేశం

- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటన




**టీ మీడియా, మే 12, ఢిల్లీ బ్యూరో :** నీట్ ప్రశ్నాపత్రం లీక్, పరీక్ష నిర్వహణలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్? యూజీ 2026 పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష మళ్లీ నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) నిర్ణయించింది. త్వరలోనే నీట్ యూజీ పరీక్ష తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, సీబీఐ విచారణకు ఆదేశించిందిపరీక్ష నిర్వహణలో పారదర్శకతను కాపాడటానికి, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్?డీఏ వెల్లడించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసు విభాగాల నుంచి అందిన నివేదికల ఆధారంగా పరీక్షా ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు తెలిపింది. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నట్లు నిర్ధారణ కావడం వల్ల పాత పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### ఫీజు రీఫండ్- త్వరలోనే కొత్త తేదీలు

విద్యార్థులకు ఊరటనిచ్చేలా ఇప్పటికే చెల్లించిన పరీక్ష ఫీజును తిరిగి రీఫండ్ చేయనున్నారు. మళ్లీ నిర్వహించే పరీక్ష కోసం విద్యార్థులు ఎలాంటి అదనపు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎన్?టీఏ తన సొంత వనరులతోనే ఈ పరీక్షను నిర్వహించనుంది. రీ-ఎగ్జామ్ తేదీలు, కొత్త అడ్మిట్ కార్డుల వివరాలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రకటిస్తారు. పరీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్?టీఏ, వ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఈ నిర్ణయం తప్పలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది.

# నీటి సంపులో పడి 13 ఏళ్ల బాలిక మృతి

- అనుమానం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో :**



ఓ అపార్ట్?మెంట్?లో వాచ్?మెన్?గా పని చేస్తున్న వ్యక్తి కుమార్తె ప్రమాదవశాత్తూ నీటి సంపులో పడి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హైదరాబాద్? మియాపూర్?? పోలీస్? స్టేషన్? పరిధిలోని గోకుల్? ఫ్లాట్స్?లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మద్దిరాల తండాకు చెందిన చరణ్?, రేణుక దంపతులు గత 10 ఏళ్లుగా మియాపూర్? గోకుల్? ఫ్లాట్స్? పరిసరాల్లో వాచ్?మెన్?లుగా పని చేస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. వీరికి కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. ఎనిమిది రోజుల క్రితమే చరణ్? అక్కడి శ్రీరెసిడెన్సీ అపార్ట్?మెంట్?లో వాచ్?మెన్?గా చేరారు. సోమవారం రాత్రి 7.30 గంటల సమయంలో చరణ్? కుమార్తె 13 ఏళ్ల అమ్మాయి సారా, అపార్ట్?మెంట్? ఆవరణలో మూత తీసి ఉన్న నీటి సంపులో ప్రమాదవశాత్తూ పడిపోయింది. ఎంతకీ కుమార్తె కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు సమీపంలో గాలించారు. ఎక్కడా ఆచూకీ లేకపోవడంతో అనుమానం వచ్చి నీటి సంపులో చూడగా బాలిక అచేతనంగా కనిపించింది.

**బాలిక మృతిపై తల్లిదండ్రుల అనుమానాలు**

బాలికను వెంటనే బయటకు తీసి నిజాంపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృత్యువాతపడినట్లు వెల్లడించారు. ఆసుపత్రి యాజమాన్యం సమాచారం మేరకు మియాపూర్? పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాలిక మృతిపై తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తూ జరిగిందా? లేదా ఇంకేదైనా కారణం ఉందా? అనే కోణంలో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

**సంపు ఏర్పాటులో భద్రత చాలా ముఖ్యమైనది.**

వాటి నిర్మాణాన్ని ఇంటి గుమ్మాలకు ఎదురుగా ఉంచకూడదు. అలాగే గేట్లకు ఎదురుగా, నడక దారిలో లేకుండా ఏర్పాటు చేసుకుంటే మంచిది. సంపులకు రెండు రకాల మూతలు ఏర్పాటు చేసుకోవాలి. లోపలివైపు ఇనుపజాలీతో మూత పెట్టాలి. ఆపైన మరోమూత ఉండాలి. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న ఇంట్లో రెండు మూతలు తప్పనిసరిగా ఉండాలి. జాలీ మూత ఎప్పుడూ మూసే ఉండాలి. అలా పెడితే పొరపాటుగా పిల్లలు వాటిపై కాలు పెట్టినా కూడా తట్టుకునేలా జాలీ మూతలు ఏర్పాటు చేయాలి. అంతేకాదు నీటి సంపును శుభ్రం చేసేందుకు లోపలికి దిగి గాలి ఆడక ప్రాణాలు విడిచిన ఘటనలు కూడా ఉన్నాయి. అదే జాలీ మూత ఉంటే లోపలికి దిగినా గాలి వెలుతురు పడుతుంది. నిర్మాణంలో ఉన్న సంపులలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతుంటాయి. దీనికి ముఖ్య కారణం ఆ సంపులకు మూతలు లేకపోవడం. పిల్లలు పని ప్రదేశంలో ఆడుకుంటూ పొరపాటున సంపులో పడిపోయే ప్రమాదం ఉంది. వాటి నిర్మాణంతో పాటు సంపుపై మూతలను సిద్ధం చేసుకోవాలి. దానితో పని ముగిసిన వెంటనే మూసే ఉంచాలి. కనీసం ఇనుప జాలీ అయినా ఏర్పాటు చేసుకోవడం మేలు. చిన్న పిల్లలకు నీటితో ఆడుకోవడం అంటే మహా ఇష్టం. అదే సమయంలో తెరిచి ఉన్న నీటి సంపుల వద్దకు వెళ్లి ఆడుకునే క్రమంలో అందులో పడిపోతుంటారు. ఈ మేరకు సంపుకు దూరంగా ఉండేలా చిన్నారులకు భయం పెట్టాలి. పెద్ద పిల్లలయితే అందులో పడితే జరిగే ప్రమాదంపై అప్రమత్తంగా ఉండమని సూచించాలి. పిల్లల ముందు సంపులను శుభ్రపరిచే పని పెట్టుకోకపోవడం మంచిది. లేదంటే వాళ్లు అనుకరించి తర్వాత అందులో పడే అవకాశం లేకపోలేదు. సంపులను కడిగే క్రమంలో ఆ తర్వాత నీటి నిల్వలు పరిశీలించిన తర్వాత తప్పనిసరిగా మూతను పెట్టాలి. ఈ విషయం అస్సలు మరవకూడదు. సంపుపైన ఏర్పాటు చేసిన సిమెంటు పలకలు చెడిపోతే వెంటనే మరమ్మతులు చేయించాలి.

# హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

## -మధ్యంతర బెయిల్ కోసం పిటిషన్

**టీ మీడియా, మే 12, హైదరాబాద్ బ్యూరో :**



బాలికపై లైంగిక వేధింపులతో పోక్సో కేసు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ వార్తలుహైకోర్టుకు వేసవి సెలవులు ఉండటంతో వెకేషన్ బెంచ్‌లో బండి భగీరథ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మే 14వ తేదీన హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరపనుంది. కాగా, కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు విషయంలో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. బండి భగీరథ్ అరాచకాలపై, పోక్సో కేసు దర్యాప్తు పర్యవేక్షణాధికారిగా కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ గైక్వాడ్‌ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే.

### పర్యవేక్షణాధికారిగా రితిరాజ్ ఐపీఎస్

ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీపీ ఆనంద్ సూచనలతో సైబరాబాద్ కమిషనర్ ఎం ర మేశ్ భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ద ర్యా ప్తు పర్యవేక్షణాధికారిగా కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను నియమించారు. ఈ మేరకు సోమవా రం ఉత్తర్వులు సైతం వెలువడ్డాయి. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఈ కీలక కే సును ఆమె దర్యాప్తు చేయనున్నారు. మొదట సిట్ ఏర్పాటు చేస్తున్నట్టు మీడియాలో హడావుడి జరిగినా, చివరికి దర్యాప్తు పర్యవేక్షణాధికారిని నియమించడంతోనే ప్రభుత్వం సరిపెట్టుకున్నది. ఈ కేసు పురోగతిని రోజూ పర్యవేక్షిస్తూ, విచారణ నివేదికను నేరుగా కమిషనర్ కు సమర్పించాలని ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దని పైకి చెప్తున్నా.. ఈ కేసును నీరుగార్చడం కోసమే ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపడుతున్నదని ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### మీడియా నిశ్శబ్దాన్ని ఛేదించేలా కథనాలు

తన కొడుకుపై పోక్సో కేసు నమోదైందన్న విషయం తెలిసిన వెంటనే బీజేపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కా ర్యాలయం నుంచి పలు మీడియా సంస్థలకు ఫోన్లు వెళ్లాయని, డిజిటల్ మీడియాకు, యూ ట్యూబర్లకు, మెయిన్‌స్ట్రీమ్ మీడియాలోని కొన్ని పత్రికలు, చానెళ్లకు ప్యాకేజీలు మాట్లాడేశారని ఆరోపణలొచ్చాయి. పోక్సో కేసు వార్తలు ప్రసారం చేయొద్దని, ప్రచురించవద్దని చెప్తూనే.. ఆ కేసును ఒక 'హనీట్రాప్'గా చిత్రీకరించాలని సూచనలు అందాయి. కాసులకు కక్కుర్తిపడ్డ ఆ సంస్థలు అలాగే ప్రసారం చే శా యి. మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో నమస్తే తెలంగాణ, టీన్యూస్, తెలంగాణ టుడే, డిజిటల్ మీ డియాలో తెలుగుస్క్రైబ్, మిర్రర్ వంటివి, పలు సోషల్ మీడియాలో పలు వేదికలు బాధితురాలి పక్షాన పోరాటమే చేశాయి. ప్రధాన వార్తా కథనాలు రోజంతా ప్రసారం చే యడంతో అసలు వాస్తవం ప్రజలకు తెలిసిం ది. బాధితురాలు తరఫున బీఆర్ఎస్ చేస్తు న్న పోరాటాన్ని 'నమస్తే తెలంగాణ' ప్రముఖంగా ప్రచురిస్తుండటంతో కాంగ్రెస్-బీజేపీ మైత్రికి బీటలు వారాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ కేసులో ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కలుగజేసుకోవాల్సి వచ్చింది. నాటి నుంచి నేటి వరకూ తెలంగాణ పక్షాన, బాధితుల తరఫున పోరాడుతున్న 'తెలంగాణ మీడియా'కు అటు ప్రజల నుంచి, సోషల్ మీడియా నుంచి పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# స్కూళ్లకు దగ్గర్లో మద్యం దుకాణాలు

## - -మూసేయాలని ఆదేశాలు

**టీ మీడియా, మే 12, చెన్నై బ్యూరో:**




:ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ రాష్ట్రంలో మద్యం నియంత్రణ దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న టాస్మాక్ మద్యం దుకాణాల్లో 717 రిటైల్ ఔట్‌లెట్లను మూసివేయాలని ఆదేశించారు. ప్రార్థనా మందిరాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న మద్యం దుకాణాలను గుర్తించి, వచ్చే రెండు వారాల్లో పూర్తిగా మూసివేయాలని స్పష్టమైన గడువు విధించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ టాస్మాక్ మద్యం దుకాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొత్తం 4,765 టాస్మాక్ రిటైల్ షాపులు కొనసాగుతున్నాయి. వీటిలో ప్రార్థనా మందిరాలు, విద్యాసంస్థలు, బస్టాండ్ల సమీపంలో నడుస్తున్న దుకాణాలను ప్రత్యేకంగా గుర్తించేందుకు ప్రభుత్వం సర్వే చేపట్టింది. ఆ సర్వేలో మొత్తం 717 మద్యం దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా సున్నిత ప్రాంతాల పరిధిలో కొనసాగుతున్నట్లు తేలింది. వీటిలో 276 దుకాణాలు ప్రార్థనా మందిరాల సమీపంలో ఉండగా, 186 షాపులు విద్యాసంస్థల దగ్గర, మరో 255 దుకాణాలు బస్టాండ్ల సమీపంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వీటిని వెంటనే మూసివేయాలని సీఎం విజయ్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా బస్టాండ్ల సమీపంలో మద్యం దుకాణాల వల్ల మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయాన్ని మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని తగ్గించే దిశగా ఇది కీలక అడుగుగా మారుతుందని భావిస్తున్నారు. తమిళనాడులో టాస్మాక్ దుకాణాలు ప్రభుత్వానికి భారీ ఆదాయ వనరుగా ఉన్నాయి. ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయల ఆదాయం మద్యం విక్రయాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు చేరుతోంది. అయినప్పటికీ మద్యం దుకాణాల సంఖ్య తగ్గించాలని చాలా కాలంగా అన్ని రాజకీయ పార్టీల నుంచీ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్ల నుంచి టాస్మాక్ షాపులపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూ వచ్చింది. ఇటీవల టాస్మాక్ వ్యవహారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దృష్టికీ వెళ్లింది. గత ఏడాది టాస్మాక్ సంస్థతో పాటు అనుబంధ సంస్థలపై మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ దాడులు నిర్వహించింది. మద్యం విక్రయాలు, టెండర్లలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. దీంతో టాస్మాక్ వ్యవస్థపై రాజకీయంగా కూడా పెద్ద చర్చ నడిచింది. ఇదిలా ఉండగా, తమిళగ వెట్రి కళగం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో డ్రగ్ ఫ్రీ తమిళనాడు లక్ష్యంగా మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుబడి ఉంటామని విజయ్ హామీ ఇచ్చారు. దశలవారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని కూడా పేర్కొన్నారు. తాజాగా 717 టాస్మాక్ షాపుల మూసివేత నిర్ణయం ఆ హామీల అమలులో తొలి అడుగుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని టాస్మాక్ దుకాణాలపై కూడా సమీక్ష జరిగే అవకాశముందని సమాచారం. ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరో దశలో అదనపు షాపులు మూసివేసే అవకాశాలపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సీఎం విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం తమిళనాడు రాజకీయాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.